# CABE నివేదిక.. యుద్ధానంతర ప్రణాళిక

## ఏప్రిల్ 4 తరువాయి...

### జ్యోతిబా పులే

- 1850వ సంవత్సరాన్ని మహిళా విద్య పునర్జన్మ ఏర్పడిన/ఎత్తిన సంవత్సరంగా పేర్కొంటారు-1850
- 1851లో నిమ్నజాతి బాలికల కోసం పాఠశాలలు స్థాపించారు. అంటరానితనం నిర్మూలన కోసం పోరాడారు. అందుకే ఈయనను మహాత్మా, భారతదేశ క్రాంతి కారుడు అని, మహారాష్ట్ర మార్టిన్ లూథర్ అని పేర్కొంటారు.
- వీరు రచించిన గ్రంథం 'బ్రాహ్మణాచే కసబ్'
- జ్యోతిబాపులే నా గురువు అని అంబేద్కర్ పేర్కొన్నారు.
- మొదటి మహిళా ఉపాధ్యాయురాలు- సావిత్రిబాయి పులే



- కేంద్ర ప్రభుత్వంలో ప్రాథమిక విద్యకే ఒక శాఖ, ప్రత్యేక కార్యదర్శిని నియమించారు.
- పాఠశాలకు పంపని తల్లిదండ్రులను శిక్షించాలి.
- గోపాలకృష్ణ గోఖలేకు ప్రేరణ గైక్వాడ్ మహారాజ్. (1893-94)లో బరోడా సంస్థానంగా పిలవు బడే శాయాజీరావు నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రయోగాత్మకంగా అమలు చేస్తూ 1906 నాటికి బరోడా సంస్థానం మొత్తం అమలు చేయాలి.
- గోపాలకృష్ణ గోఖలే అనుసరించిన చట్టాలు బ్రిటిష్ యాక్ట్-1870, 1877, 1880
- పటేల్ యాక్ట్ అనే పేరుతో 1918 బొంబాయి మున్సిపాలిటీ అమలు చేసింది.

### 1913 బ్రిటిష్‌వారి నూతన విద్యా విధానం

- పూర్వ ప్రాథమిక పాఠశాలలను విస్తరించి అందరికి విద్యను అందుబాటులోకి తీసుకురావాలి.
- గ్రామీణ, పట్టణ ప్రాంత పాఠశాలలకు వేర్వేరు ప్రణాళికలు
- 1:30/1:40 ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి
- ఉపాధ్యాయులు స్థానిక భాషలో నిష్ణాతులై ఉండాలి
- మాధ్యమిక పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి, వేసవిలో శిక్షణా తరగతులు
- సెకండరీ విద్యను ప్రైవేటీకరణ చేయాలి, విశ్వవిద్యాలయాల విద్యా వ్యాప్తిలో భాగంగా 185 కళాశాలలను స్థాపించాలి.

### శాడ్లర్ కమిషన్ (1917)

- 1917లో కలకత్తా విశ్వవిద్యాలయంలో ఏర్పడిన సమస్య అధ్యయనం కోసం లీడ్స్ యూనివర్సిటీ వీసీ అయిన మైఖేల్ శాడ్లర్‌ను అధ్యక్షుడిగా, సర్ ఫిలిప్ హర్టాగ్ మొదలైనవారు సభ్యులుగా ఏర్పాటు చేశారు
- కలకత్తా సమస్యను పరిష్కరించడానికి ఢాకాలో కూడా విశ్వవిద్యాలయం ఉండాలి
- దీర్ఘకాలిక వీసీ (ఉపకులపతి) ఉండాలి
- వీరు ఇతర యూనివర్సిటీలకు కూడా సూచనలు చేశారు
- 10+2+3 విధానాన్ని అమల్లోకి తీసుకురావాలన్నారు.
- ఇంటర్మీడియట్‌ను వేరు చేస్తూ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ అండ్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఉండాలని సూచించారు
- డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఆరోగ్య వ్యాయామ శాఖ) ఉండాలని సూచించారు
- యూనివర్సిటీలో సాంకేతిక విద్య కోర్సులు ఉండాలని సూచించారు
- సెనెట్‌ను కోర్టుగా పరిగణించాలి
- అదేవిధంగా సిండికేట్‌ను ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌గా పరిగణించాలి
- మ్యాథ్స్, ఇంగ్లిష్ మినహా ఇతర సబ్జెక్టులను మాతృ భాషలో బోధించాలి.
- ఇంటర్, డిగ్రీ స్థాయిల్లో ఉపాధ్యాయుల కోసం విద్య ఒక సబ్జెక్టుగా ఉండాలి

### హర్టాగ్ కమిటీ (1929)

- 1919లో రౌలత్ చట్టాన్ని బ్రిటిష్‌వారు ఏర్పాటు చేశారు
- రౌలత్ చట్టం పనితీరును మెరుగుపరచడం, విద్యను కూడా ఒక అంశంగా చేరుస్తూ 1927లో సైమన్ కమిషన్‌ను ఏర్పాటు చేశారు.
- భారత జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సైమన్ గో బ్యాక్ అనే నినాదంతో ఉద్యమం
- ఈ కమిషన్‌లో ఢాకా యూనివర్సిటీలో పని చేసిన సభ్యుడు- సర్ ఫిలిప్ హర్టాగ్.
- వీరు ప్రాథమిక విద్య ముందుకు కొనసాగకపోవడానికి గల కారణాలు మారుమూల గ్రామీణ ప్రాంతాలు, రవాణా, సౌకర్యాలు లేకపోవడం, పేదరికం, నిరక్షరాస్యత, కులం, మతం, అనారోగ్యం ప్రధాన కారణం వీటితో పాటు వృథా/అపవ్యయం/వేస్టేజ్ అంటే మధ్యలో చదువు మానేయడం, దీన్ని నియంత్రించడానికి పర్యవేక్షకుల సంఖ్యను పెంచాలి. స్తబ్దత/నిలుపుదల/Stagnation- అంటే ఒకే తరగతిలో ఎక్కువ కాలం కొనసాగడం. అందువల్ల ఉపాధ్యాయులకు నాణ్యతతో కూడిన శిక్షణ, అర్హతలను పెంచడంతో పాటు వేతనాలను పెంచాలి
- ఉన్నత పాఠశాల స్థాయిలో వాణిజ్య, పారిశ్రామిక కోర్సులను ప్రవేశపెట్టాలి.
- యూనివర్సిటీల్లో విద్యా ప్రమాణాలు పెంచి గ్రంథాలయాలు స్థాపించాలి.
- 1921లో ప్రాథమిక విద్యా నిర్వహణ బాధ్యత భారత మంత్రులకు అప్పగించాలి. దీని కోసం 1921లో CABE (కేంద్రీయ విద్యా సలహా బోర్డు) ఏర్పాటు చేసి ఆర్థిక మాంద్యం కారణంగా రద్దు చేశారు.
- హర్టాగ్ సిఫారసులతో 1935లో CABE పని చేయటం ప్రారంభం, పర్యవేక్షకుల సంఖ్యను పెంచడం, శాస్త్రీయ దృక్పథంతో కూడిన పాఠ్య ప్రణాళికలు ఏర్పాటయ్యాయి. విద్యా విస్తరణను నిలుపుచేసి విద్యా ప్రమాణాలను పెంపొందించాలని పేర్కొనడంతో 1930 నుంచి 1937 మధ్యలో అనేక పాఠశాలలను మూసివేశారు.

### అబాట్ ఉడ్ నివేదిక (1937)

- భారతదేశంలోని విద్య ఉద్యమ దశలుగా మూడు దశలను పేర్కొంటారు. అవి..
- 1వ దశ (1905-1910)
- బెంగాల్ విభజనతో ప్రారంభమైంది
- 1905, జూలై 4న బెంగాల్ విభజన ప్రకటన వెలువడి 1905, అక్టోబర్ 16 నుంచి బెంగాల్ విభజన అమలు జరిగింది. అందువల్ల దీన్ని బెంగాల్ ప్రజలు 'శోకదినంగా' పేర్కొంటారు.
- ఈ విద్య మాకు వద్దు అనే నినాదంతో ఉద్యమం కొనసాగింది.
- ఈ మొదటి దశ ఉద్యమానికి సాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్, సర్ గురుదాస్ చటర్జీ, అరవింద్ ఘోష్.
- నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నేషనల్ కాలేజ్‌ను ఏర్పాటు చేసి అరవింద్ ఘోష్‌ను ప్రథమ ప్రిన్సిపల్‌గా నియమించారు.

### రెండో దశ (1911-1922)

- వీటిలో చెప్పుకోదగిన ఉద్యమాలు 1917 చంపారన్ సత్యాగ్రహం.
- 1920 సహాయ నిరాకరణోద్యమం
- వీటికి గాంధీజీ నాయకత్వం వహించాడు
- 1923-29 నిశ్శబ్ద కాలం

### మూడో దశ (1930-38)

- శాసనోల్లంఘన ఉద్యమంతో ప్రారంభమైంది
- 1937లో మహాత్మాగాంధీ వార్ధా ప్రాంతంలో ఆల్ ఇండియా నేషనల్ ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్స్‌ను నిర్వహిస్తూ జాకీర్ హుస్సేన్ అధ్యక్షుడిగా సమావేశం నిర్వహించారు
- గాంధీ హరిజన్ పత్రికలో కూడా బేసిక్ విద్య కోసం ప్రస్తావించారు.
- బేసిక్ అనే పదం బేస్ అనే పదం నుంచి తీసుకున్నారు. అంటే అంతిమంగా లేదా మొత్తం అంశాలపై ఆధారపడి లేదా తయారు చేసిన విషయానికి సంబంధించిన పునాది అని అర్థం.

### ముఖ్యాంశాలు...

- 1. మాతృభాష,
  2. శిశు కేంద్రీకృత విద్యా విధానం,
  3 కృత్యాలు
- ఈ విద్యపై ప్రజలు ఆసక్తి చూపించకుండా ఉండటం కోసం అబాట్ ఉడ్స్‌ను నియమించారు.
- విద్య సాంకేతిక పరంగా నిత్య జీవితానికి ఉపయోగపడేలా ఉండాలి.
- ప్రాథమిక విద్య చిన్న పిల్లల స్వాభావిక అభిరుచులను అనుసరించి కృత్యాల ద్వారా, ఆట పాటల ద్వారా కొనసాగాలి.
- పాఠ్య పుస్తకాలపై తక్కువ ఆధారపడాలి
- ఉపాధ్యయులకు రెండు సం.ల శిక్షణ, మహిళా టీచర్లను నియమించాలి.

### సార్జంట్ నివేదిక (1944)

- 1939 నుంచి 1944 కాలాన్ని విద్యపై కమిషన్‌లు లేకపోవడంతో చీకటి కాలం అంటారు.
- బ్రిటిష్ వారికి విద్యలో సలహాదారుడిగా ఉన్న జాన్ సార్జంట్‌ను CABE (సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్) విస్తృతమైన విద్యా పథకాన్ని భారతదేశ విద్య కోసం రూపొందించమని కోరింది. అందువల్ల దీన్ని CABE నివేదిక లేదా యుద్ధకాల అనంతర ప్రణాళిక అని అంటారు.
- 3-6 సం.లు ఉచిత పూర్వ ప్రాథమిక విద్య
- 6-14 సం.లు నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య. ఇది ఇండియాలో 1984కి సాధించారు. (40 సం.లు)

డీఎస్సీ ప్రత్యేకం
పీఈఈ

- ఉన్నత పాఠశాల విద్యలో విద్యా సంబంధ, సాంకేతిక, వాణిజ్య విద్యలు ఉండాలి.
- ఇంటర్ మొదటి సం. ఉన్నత పాఠశాలలకు, రెండో సం. డిగ్రీ కళాశాలకు అనుసంధానించాలి.
- దివ్యాంగులకు ప్రత్యేక పాఠశాలలు
- 10 నుంచి 40 సం.లు వయస్సు కలిగిన పాఠశాలకు రాని వారికి అక్షరాస్యత, వయోజన విద్యా కార్యక్రమాలు, గ్రంథాలయాలు ఉండాలి.
- ఉపాధ్యాయులకు శిక్షణ, సలహా సంఘం
- పాఠశాలలో సాంఘిక వినోద కార్యక్రమాలు
- యూజీసీ (విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం)
- ఉపాధి అవకాశాల కోసం ఎంప్లాయిమెంట్ బ్యూరోస్

### ప్రాక్టీస్ బిట్స్

1. సార్జంట్ నివేదిక అమలుకు కోరిన గడువు (సంవత్సరాలు)?
   1. 40  2. 20  3. 30  4. 10
2. నిలుపుదల, స్తబ్దతను అరికట్టడానికి సూచించిన కమిషన్?
   1. ఈశ్వరీబాయి పటేల్ కమిషన్
   2. మొదలియార్ కమిషన్
   3. యశ్‌పాల్ కమిటీ
   4. కొఠారీ విద్యా కమిషన్
3. గోఖలే తీర్మానంలో ముఖ్యాంశం?
   1. ఉచిత విద్య
   2. ఉపాధ్యాయ నిష్పత్తి
   3. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య
   4. తరగతి గది పునర్నిర్మాణం
4. 10+2+3 నమూనాను సూచించేది?
   1. కొఠారీ విద్యా కమిషన్
   2. ఈశ్వరీబాయి పటేల్ కమిషన్
   3. యశ్‌పాల్ కమిటీ
   4. ఆచార్య రామ్మూర్తి కమిటీ

సమాధానాలు
1. 1  2. 2  3. 3  4. 1



దుర్గాప్రసాద్
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

### విశ్వవిద్యాలయాల విద్యా కమిషన్(1902)

- 1897 నుంచి 1902 వరకు కరువు, ప్లేగు వ్యాప్తి చెందడంతో విద్య లేని కారణంగా నిశ్శబ్ద కాలం అయ్యింది.
- 1899లో లార్డ్ కర్జన్ ప్రవేశం
- 1901లో భారతీయులు లేకుండా భారతీయ విద్యపై సిమ్లాలో మొదటి విద్యా సమావేశం (రహస్యంగా) నిర్వహించారు.
- ఈ సమావేశంలో 150 అంశాలను ప్రస్తావించగా ప్రధాన అంశం ప్రాథమిక విద్య
- అందువల్ల లార్డ్‌కర్జన్ 1904లో ఎలిమెంటరీ పాఠశాల నిర్వహణ కోసం ఉపాధ్యాయుల నియామకం కోసం నిధులు విడుదల చేశారు.
- థామస్ ర్యాలీ అధ్యక్షతన 1902లో విశ్వవిద్యాలయాల విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశారు.
- 1904లో భారతీయుల కోసం భారతీయ విశ్వవిద్యాలయాల చట్టం తీసుకొచ్చారు.
- సమస్యల పరిష్కారానికి సెనెట్, సిబ్బంది నియామకం కోసం సిండికేట్ ఉండాలని సూచించారు
- ఈ కాలంలో నాణ్యమైన మాధ్యమిక విద్యపై విశ్వవిద్యాలయాలపై ఆధిపత్యం, విదేశాంగ శాఖలో ఉన్న విద్యాశాఖను ప్రత్యేక విద్యాశాఖగా మార్పు చేశారు
- లార్డ్‌కర్జన్ ప్రభుత్వ ఉద్యోగాలు రానివారికి ప్రైవేటు ఉద్యోగాలకు అనుమతి లేదని ప్రకటించారు.
- ఉన్నత విద్యా లక్ష్యం కేవలం ఉద్యోగాల కల్పన కోసం అంటూ గోపాలకృష్ణ గోఖలే దీన్ని వ్యతిరేకించారు.

### గోపాలకృష్ణ గోఖలే (1910-1911)

- వీరు పుణె ఫెర్గూసన్ కళాశాలలో పని చేశారు.
- Servents of India Society స్థాపకర్త.
- Imperial legislative council లోని సభ్యుడు
- 6-10 సంవత్సరాల వయస్సు కలిగిన వారందరికి ప్రాథమిక విద్య ఉచితంగా అందించాలి
- ఈ ప్రస్తావన 1910లో ఒకసారి, 1911లో మరోసారి తీసుకొచ్చారు.
- అమాయకులు, నిరక్షరాస్యులు ఉన్న జాతి సంపూర్ణమైన అభివృద్ధిని సాధించలేదు, పోటీపడలేదు.
- స్థానిక, కేంద్ర ప్రభుత్వాలు 1:2 నిష్పత్తిలో ఖర్చులు భరించాలి. స్థానిక ప్రభుత్వాలు సెస్ (Tax) ద్వారా వనరులు సమకూర్చుకోవచ్చు.

## నిపుణ — విద్య, ఉద్యోగ సమాచారం

### ఐఐటీలో...

న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 27
- పోస్టులు: మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్, సిస్టమ్ అనలిస్ట్, ప్రొడక్షన్ అసిస్టెంట్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 19
- వెబ్‌సైట్:www.iitd.ac.in

### ఏఐఏఎస్ఎల్‌లో...

ఏఐ ఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఐఏఎస్ఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 74
- పోస్టులు: డిప్యూటీ మేనేజర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్, కస్టమర్ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ తదితరాలు
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీలు: ఏప్రిల్ 16- 19
- వెబ్‌సైట్: https://www.aiasl.in

### డిప్లొమా కోర్సులు

హైదరాబాద్ బాలానగర్‌లోని ఎంఎస్ఎంఈ టూల్ రూం - సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్‌లో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైంది.

- కోర్సులు: డిప్లొమా ఇన్ టూల్, డై అండ్ మౌల్డ్ మేకింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, డిప్లొమా ఇన్ ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్ ఇంజినీరింగ్, డిప్లొమా ఇన్ ప్రొడక్షన్ ఇంజినీరింగ్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: మే 13
- వెబ్‌సైట్: https://citdindia.org

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్... జనరల్ స్టడీస్,కెమిస్ట్రీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# విస్తృత స్థాయిలో అంగీకారం, పార్టీల సంప్రదింపుల కోసం ఏర్పాటు చేసిన కమిటీ?

## ఏప్రిల్ 1 తరువాయి

29. కింది వాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి?
1) కేసీఆర్ 2003, మార్చి 27న ఢిల్లీకి వెయ్యికార్ల యాత్ర చేపట్టాడు
2) జార్ఖండ్ ముక్తి మోర్చా అధ్యక్షుడు శిబూసోరెన్ ఆహ్వానం మేరకు ఈ యాత్ర చేపట్టడం జరిగింది
3) ఈ ర్యాలీ అనంతరం రాంలీలా మైదానం (ఢిల్లీ)లో జరిగిన సభలో రాంవిలాస్ పాశ్వాన్ తెలంగాణకు మద్దతు పలికారు
4) వెయ్యి కార్ల యాత్ర గురించి వి. ప్రకాశ్ 'టీఆర్ఎస్ పదేండ్ల ప్రయాణం' అనే పుస్తకంలో వివరించాడు

30. టీఆర్ఎస్ రెండో వార్షికోత్సవ సభ గురించి సరికాని వాటిని గుర్తించండి?
ఎ) ఈ సభను వరంగల్ జైత్రయాత్రగా పిలిచారు
బి) ఈ సభకు కేసీఆర్ సైకిల్‌పై వచ్చారు
సి) ఈ సభకు 15 లక్షల మంది ప్రజలు హాజరుకావడంతో మాజీ ప్రధానమంత్రి దేవేగౌడ ఈ సభను దేశంలోని అతిపెద్ద సభగా వర్ణించారు
డి) ఈ సభ 2002 ఏప్రిల్ 27న హనుమకొండలో జరిగింది
1) ఎ, బి, సి సరికావు
2) బి, సి సరికావు
3) ఎ, డి సరికావు  4) డి సరికాదు

31. జలసాధన ఉద్యమంలో భాగంగా కేసీఆర్ కింది పాదయాత్రలు నిర్వహించారు?
ఎ) రాజోలిబండ నీరు తరలింపు గురించి (మహబూబ్‌నగర్) అలంపూర్ నుంచి గద్వాల వరకు
బి) నాగార్జునాసాగర్ ఎడమ కాలువ కోసం కోదాడ నుంచి హాలియా వరకు
సి) శ్రీరాంసాగర్ వరద కాలువ కోసం ఆర్మూర్ నుంచి నిజామాబాద్ వరకు
1) ఎ, సి  2) బి, సి
3) ఎ, బి  4) ఎ, బి, సి

32. కింది వాటిని జతపరచండి.

| ఉద్యమకారులు | ఉద్యమ ప్రదేశాలు |
|---|---|
| 1) బన్వరీలాల్ పురోహిత్ | ఎ) హరిత ప్రదేశ్ |
| 2) బాబులాల్ తివారీ | బి) ప్రత్యేక విదర్భ |
| 3) కేసీఆర్ | సి) ప్రత్యేక బుందేల్‌ఖండ్ |
| 4) అజిత్ సింగ్ | డి) తెలంగాణ |

1) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ  2) 1-సి, 2-బి, 3-ఎ, 4-డి
3) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి  4) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

33. 2003, సెప్టెంబర్ 9న కొత్త రాష్ట్రాల కోసం జాతీయ ఫ్రంట్ ఏర్పడింది. దీనికి కన్వీనర్ ఎవరు?
1) కేసీఆర్
2) బాబులాల్ తివారీ
3) శిబూసోరెన్
4) బన్వరీలాల్ పురోహిత్

34. 2004లో జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ కింది ఏ పార్టీలతో పొత్తు పెట్టుకుంది?
ఎ) సీపీఐ  బి) సీపీఎం
సి) కాంగ్రెస్ (ఐఎన్‌సీ) డి) టీడీపీ
1) ఎ, బి  2) బి, సి
3) ఎ, బి, సి  4) ఎ, బి, డి

35. 2004లో కేసీఆర్ ఏ నియోజకవర్గంలో పోటీ చేసి గెలిచేవారు?
ఎ) సిద్దిపేట శాసనసభ
బి) గజ్వేల్ శాసనసభ
సి) కరీంనగర్ లోక్‌సభ
డి) మెదక్ లోక్‌సభ
1) బి, డి  2) ఎ, డి
3) ఎ, సి  4) బి, సి

36. 2004 ఎన్నికల్లో టీఆర్ఎస్ పోటీ చేసి గెలిచిన స్థానాల గురించి సరైన వాక్యం?
1) 42 శాసనసభ , 6 లోక్‌సభ స్థానాలకు పోటీ, 36 శాసనసభ, 6 లోక్‌సభ స్థానాలు గెలిచింది
2) 42 శాసనసభ, 6 లోక్‌సభ స్థానాల్లో పోటీ, 26 శాసనసభ, 5 లోక్‌సభ స్థానాల్లో గెలుపు
3) 52 శాసనసభ, 5 లోక్‌సభ స్థానాల్లో పోటీ, 26 శాసనసభ, 5 లోక్‌సభ స్థానాల్లో గెలుపు
4) 26 శాసనసభ, 5 లోక్‌సభ స్థానాల్లో పోటీ, అన్నింటిలో గెలుపు

37. 2004 యూపీఏ కేంద్రప్రభుత్వంలో చేరిన తర్వాత టీఆర్ఎస్ పార్టీకి కేటాయించిన మంత్రి పదవుల్లో సరికాని వాక్యం?
ఎ) కేసీఆర్‌కు మొదట కార్మికశాఖ మంత్రి, తర్వాత ఓడరేవుల మంత్రిత్వశాఖ
బి) ఆలె నరేంద్రకు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ
సి) కేసీఆర్ మొదటగా ఓడరేవుల మంత్రిత్వ శాఖ, తర్వాత కార్మికశాఖ మంత్రి
డి) ఆలె నరేంద్రకు వ్యవసాయ శాఖ మంత్రి. కేసీఆర్‌కు రవాణా శాఖ మంత్రి
1) ఎ, బి  2) బి, సి
3) ఎ, డి  4) సి, డి

38. 2004లో వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి కేబినెట్‌లో టీఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికై మంత్రులుగా నియమించబడినవారు?
ఎ) డా.జి. విజయరామారావు
బి) ఈటల రాజేందర్
సి) టి. హరీశ్‌రావు
డి) నాయిని నరసింహారెడ్డి
1) ఎ, బి, సి  2) ఎ, సి, డి
3) బి, సి, డి  4) ఎ, బి, డి

39. తెలంగాణపై వివిధ రాజకీయ పార్టీల అభిప్రాయం తెలుసుకొనుటకు 'విస్తృత స్థాయిలో అంగీకారం' పార్టీల సంప్రదింపులకు 2005లో ఏర్పాటు చేసిన కమిటీ?
1) గులాంనబీ ఆజాద్ కమిటీ
2) సుశీల్ కుమార్ షిండే కమిటీ
3) దిగ్విజయ్ సింగ్ కమిటీ
4) ప్రణబ్ ముఖర్జీ కమిటీ

40. 2005, సెప్టెంబర్ 10న జరిగిన జన జాగరణ సేన గురించి సరికాని వాక్యం?
1) విద్యార్థి యువకుల్లో తెలంగాణ ఉద్యమం పట్ల అంకిత భావం కలిగించటానికి టీఆర్ఎస్ ఈ కార్యక్రమం నిర్వహించింది
2) ఈ కార్యక్రమానికి చీఫ్ కమాండర్ ఉమాకాంత్
3) వి. ప్రకాశ్ పర్యవేక్షణలో ఇది జరిగింది
4) తెలంగాణలోని ప్రముఖ సీనియర్ రాజకీయ నాయకులకు తెలంగాణ ఉద్యమంపై అవగాహన కార్యక్రమం




41. 2009 ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ కింది పార్టీలతో పొత్తు ఏర్పాటు చేసుకొని మహాకూటమిగా అవతరించింది?
ఎ) కాంగ్రెస్ (ఐఎన్‌సీ)  బి) సీపీఐ
సి) సీపీఎం  డి) టీడీపీ
1) ఎ, బి, సి  2) బి, సి, డి
3) ఎ, బి  4) బి, డి

42. 2009 ఎన్నికల్లో వివిధ రకాల పార్టీల మ్యానిఫెస్టోలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో సరికానిది?
1) టీడీపీ: ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమిస్తాం, రాష్ట్ర ఏర్పాటుకు సహకరిస్తాం
2) సీపీఐ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సహకరిస్తాం
3) బీజేపీ : జాతీయ స్థాయిలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే 100 రోజుల్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తాం
4) సీపీఐ-ఎం: తెలంగాణకు మద్దతు ఇస్తాం

43. దేవేందర్‌గౌడ్ ఏర్పాటు చేసిన నవ తెలంగాణ పార్టీని ఏ పార్టీలో విలీనం చేశాడు?
1) టీఆర్ఎస్  2) కాంగ్రెస్
3) టీడీపీ  4) ప్రజారాజ్యం

44. కింది వాటిలో హైదరాబాద్ ఫ్రీజోన్ విధానానికి దారి తీసిన పేరా / నిబంధన సంఖ్య ఎంత?
1) 14(ఎ)  2) 14(సి)
3) 14(బి)  4) 14 (ఎఫ్)

45. 2009, అక్టోబర్ 21న కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని నినదించినది ఏ సభలో?
1) ఉద్యోగుల గర్జన సభ - సిద్దిపేట
2) తెలంగాణ ఆత్మగౌరవ సభ - నల్లగొండ
3) సింహగర్జన సభ - కరీంనగర్
4) తెలంగాణ గర్జన సభ - సికింద్రాబాద్

46. కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి?
1) 14(ఎఫ్) ప్రకారం హైదరాబాద్‌లో పనిచేసే పోలీస్ వ్యవస్థ ఫ్రీజోన్‌గా పరిగణించబడుతుంది
2) ఆంధ్రా నుంచి హైదరాబాద్‌కు వచ్చిన పోలీసులకు వ్యతిరేకంగా ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చింది
3) 2009 అక్టోబర్ 9న సుప్రీంకోర్టు హైదరాబాద్ ఫ్రీజోన్ అని తీర్పు ఇచ్చింది
4) పైవన్నీ సరైనవే

47. 2009 నవంబర్ 21న ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సంఘాలన్నీ కలిసి విద్యార్థి జాయింట్ యాక్షన్ కమిటీగా (ఓయూ జేఏసీ) ఏర్పడ్డాయి. దీనికి చైర్మన్ ?
1) పిడమర్తి రవి
2) బాల్క సుమన్
3) ప్రొ. కోదండరాం
4) పైవారెవరూ కాదు

48. కింది వాక్యాల్లో సరికానిది?
1) కేసీఆర్ 2009 నవంబర్ 29న ఆమరణ నిరాహార దీక్షను చేపట్టాడు
2) నిరాహార దీక్ష కోసం సిద్దిపేట దగ్గర రంగనాథపల్లికి వెళ్లేదారిలో కరీంనగర్‌లోని అల్గునూరు వద్ద కేసీఆర్‌ను అరెస్టు చేశారు
3) కేసీఆర్ అరెస్టు చేసి వరంగల్‌లోని సెంట్రల్ జైలుకు తరలించారు
4) శ్రీకాంతాచారి అనే టీఆర్ఎస్ విద్యార్థి నాయకుడు ఎల్బీనగర్ చౌరస్తాలో పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడు

49. 2009 డిసెంబర్ 9న చిదంబరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించి అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెడతారని ప్రకటించినపుడు ఆయన ఏ మంత్రిత్వశాఖలో ఉన్నారు?
1) ఆర్థిక శాఖమంత్రి
2) హోంశాఖ మంత్రి
3) రక్షణ శాఖ మంత్రి
4) న్యాయశాఖ మంత్రి

50. తెలంగాణ రాజకీయ ఐక్యకార్యాచరణ కమిటీ గురించి సరికానిది?
1) 2009 డిసెంబర్ 24న టీజేఏసీ ఏర్పడింది
2) కన్వీనర్ - ప్రొ. కోదండరాం, కో కన్వీనర్- మల్లేపల్లి లక్ష్మయ్య
3) టీజేఏసీలోని పార్టీలు టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ, న్యూడెమోక్రసీ, తెలంగాణ టీడీపీ ఫోరం.
4) టీజేఏసీలో నుంచి తప్పుకున్నట్లు ప్రకటించిన పార్టీ బీజేపీ

51. కింది వాటిని జతపరచండి?

| టీ-జేఏసీ భాగస్వామ్యసంస్థలు | స్థాపకులు |
|---|---|
| 1) తెలంగాణ ఉద్యోగుల సంఘం | ఎ) విఠల్ |
| 2) టీఎన్‌జీవో అసోసియేషన్ | బి) దేవీ ప్రసాద్ |
| 3) డాక్టర్స్ జేఏసీ | సి) బూర నర్సయ్య గౌడ్ |
| 4) తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ | డి) శ్రీనివాస్ గౌడ్ |

1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
4) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

52. 2009లో డా. వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఏర్పాటుపై అభిప్రాయాలు స్వీకరించడానికి ఏర్పాటు చేసిన కమిటి?
1) రోశయ్య కమిటీ
2) జానారెడ్డి కమిటీ
3) ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కమిటీ
4) చిన్నారెడ్డి కమిటీ

53. తెలంగాణ ఏర్పడితే మనం హైదరాబాద్‌లో విదేశీయులం అవుతాం అని పేర్కొన్నవారు?
1) ఎన్. చంద్రబాబు నాయుడు
2) వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి
3) వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి
4) లగడపాటి రాజగోపాల్

54. తెలంగాణ అభిప్రాయ సేకరణ కోసం ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశానికి (2010, జనవరి 5) కాంగ్రెస్ పార్టీ నుంచి హాజరైన తెలంగాణ ప్రాంత వ్యక్తి?
1) జానారెడ్డి  2) శ్రీధర్‌బాబు
3) ఉత్తమ్ కుమార్ రెడ్డి
4) దామోదర రాజనరసింహ

55. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా 2010 జూలై 31న ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన బీజేపీ పార్టీ ఎమ్మెల్యే?
1) జి. కిషన్ రెడ్డి
2) యెండల లక్ష్మీనారాయణ
3) బండారు దత్తాత్రేయ
4) డా. లక్ష్మణ్

56. మానుకోట సంఘటన కింది ఎవరి పర్యటనలో భాగంగా జరిగింది?
1) ఎన్. చంద్రబాబు నాయుడు
2) వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి
3) కిరణ్ కుమార్ రెడ్డి
4) వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి

సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 29-2 | 30-4 | 31-3 | 32-1 |
| 33-1 | 34-3 | 35-3 | 36-2 |
| 37-3 | 38-2 | 39-4 | 40-4 |
| 41-2 | 42-4 | 43-4 | 44-4 |
| 45-1 | 46-4 | 47-1 | 48-3 |
| 49-2 | 50-4 | 51-1 | 52-1 |
| 53-2 | 54-3 | 55-2 | 56-4 |



టి.సురేష్‌కుమార్
టీఎస్ ఉద్యమ ఫ్యాకల్టీ
హైదరాబాద్